RNI NO : APTEL/2022/82921

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

బుధవారం 25 మార్చి 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 12 | సంచిక : 277 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551



## మళ్లీ జేడీయూ చీఫ్‌గా నీతీశ్ కుమార్ ఎన్నిక

- వరుసగా నాలుగోసారి పార్టీ చీఫ్ పదవి
- 20 ఏళ్ల సీఎం పదవికి త్వరలోనే నీతీశ్ వీడ్కోలు
- ఏప్రిల్ 10న రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం

2



## మనది మోదీ వ్యక్తిగత విదేశాంగ విధానంగా మారిపోయింది

- అదో యూనివర్సల్ జోక్
- ప్రధాని మోదీపై మండిపడ్డ రాహుల్
- కొవిడ్ సమయంలో జరిగిన విషాదాలు మర్చిపోయారని ఎద్దేవా



## ఒకే దేశం, ఒకే చట్టం

- గుజరాత్‌లో యూనిఫాం సివిల్ కోడ్‌కు ఆమోదం
- గుజరాత్‌లో ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ) బిల్లు ప్రవేశపెట్టిన సీఎం భూపేంద్ర పటేల్
- ఆమోదం తెలిపిన గుజరాత్ శాసనసభ గుజరాత్ శాసనసభ ఏకీకృత పౌర స్మృతి బిల్లు, 2026ను ఆమోదించింది.

# అసెంబ్లీల్లో మాటల యుద్ధం

- కేంద్రం నిధులపై సభలో బీజేపీ, కాంగ్రెస్ మాటల యుద్ధం
- బీజేపీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో వాదనలు
- బీజేపీఎల్పీ నేత వాదనలు ఆరోపణలకు సీతక్క కౌంటర్



**హైదరాబాద్**

అసెంబ్లీ సమావేశాల్లో ఇవాళ బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డికి మంత్రి సీతక్క మధ్య మాటల యుద్ధం సాగింది. బడ్జెట్?పై చర్చ సమయంలో ఆరు గ్యారంటీల అమలు, వికలాంగులు వితంతుల పెన్షన్? పెంపు విషయంలో మహేశ్వర్ రెడ్డి ప్రభుత్వంపై విరుచుకుపడుతూ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కేంద్రప్రభుత్వాన్ని మంత్రులు బద్నాం చేస్తున్నారని, రాష్ట్రానికి కేంద్రం ఎన్ని నిధులు ఇచ్చిందో దానిపై చర్చకు సిద్ధమంటూ సవాల్? చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మహిళలను మోసం చేస్తున్నారని, వాటికి సమాధానం చెప్పకుండా దాటవేసే ధోరణి సరికాదని విమర్శించారు. వెంటనే స్పందించిన పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క బీజేపీఎల్పీ నేత వాదనలు ఆరోపణలకు కౌంటర్ ఇచ్చారు. పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్న బీజేపీ గత పది సంవత్సరాలుగా వికలాంగులు, - మిగతా3లో



## విజయవాడకు మూడు గంటల్లో చేరే విధంగా రహదారి నిర్మాణం

- ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం
- కేంద్ర ప్రభుత్వ వార్షిక ప్రణాళికలో చేర్చిన తరువాత డీపీఆర్ తయారు చేస్తారని అసెంబ్లీలో కోమటిరెడ్డి ప్రకటన

**హైదరాబాద్**

రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వ వార్షిక ప్రణాళికలో చేర్చిన తరువాత డీపీఆర్ తయారు చేస్తారని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. విజయవాడ రహదారి ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు ట్రాఫిక్ రద్దీగా ఉందని, రామోజీ ఫిల్మ్ సిటీ దాటిన తరువాత ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు కావాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కోరారు. శాసనసభ ప్రశ్నోత్తరాల్లో భాగంగా ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంపై ప్రశ్నించారు. అనేక కళాశాలలు - మిగతా3లో



## ఆలాంటి తప్పు కేంద్ర ప్రభుత్వం చేస్తుందని అనుకోను

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- డిలిమిటేషన్ అనేది ఎప్పుడో జరగాలి.. ఇప్పటికే ఆలస్యమైంది
- ఏపీ విభజన చట్టంలోనే నియోజకవర్గ పునర్విభజన హామీ ఉంది

## పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులను గమనిస్తున్నాం



- సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయి
- పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులపై రాజ్యసభలో ప్రధాని ప్రకటన
- యుద్ధం వాణిజ్య మార్గాలపై ప్రభావం చూపడమే కాకుండా పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందన్నారు
- పశ్చిమాసియా యుద్ధం ప్రభావం దేశంపై సాధ్యమైనంత వరకు తక్కువ ఉండేలా ప్రభుత్వం అన్ని చర్యలు

# నిప్పుపై నిగ్గు తేల్చండి



- అమరావతిలో జరుగుతున్న వరుస అగ్నిప్రమాదాలపై కారణాలు వెలికి తీయండి
- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం

**అమరావతి**

రాజధాని అమరావతిలో నిప్పుపై నిగ్గు తేల్చాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత వరుసగా జరుగుతున్న అగ్నిప్రమాద ఘటనలు నిజంగా ప్రమాదాలా, లేక దాని వెనుక కుట్ర కోణం ఉందా అనేది వెలికి తీయాలని సిఎం ఆదేశించారు. వరుస ఘటనలు, అవి జరుగుతున్న తీరు చూస్తుంటే కుట్ర కోణం ఉందనే అనుమానం వస్తోందని... ఆ దిశగా మరింత లోతుగా అన్నికోణాల్లోనూ విచారణ జరపాలని - మిగతా3లో



## అందుకే సీట్ల కోసం రాజీపడ్డా

- ఈసారి అవకాశాలు పెరుగుతాయి: పవన్ కళ్యాణ్
- జనసేన ప్రజాప్రతినిధులతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భేటీ
- సభ్యత్వ నమోదు, పార్టీ కమిటీలపై సమావేశంలో చర్చ
- పునర్విభజన వల్ల అవకాశాలు మరింత పెరుగుతాయని వెల్లడి

## ఏపీ పర్యాటక ఆర్థిక ప్రగతికి గ్రోత్ ఇంజిన్

విశాఖలో రూ. 100 కోట్లతో అత్యాధునిక అమ్యూజ్‌మెంట్ పార్క్, రిసార్ట్

సమీక్షలో మంత్రి కందుల దుర్గేష్



**అమరావతి**

రాష్ట్ర పర్యాటక రంగం ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివద్ధికి కీలకమైన 'గ్రోత్ ఇంజిన్'గా మారుతోం దని, ఈ రంగంపై అధికారులు ప్రత్యేక దష్టి సారించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించనున్న సమీక్షా సమావేశం నేపథ్యంలో మంగళవారం వెలగపూడి సచివాలయంలో మంత్రి దుర్గేష్ తన ఛాంబర్ లో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా రాబోయే 15 ఏళ్లకు ఏపీటీడీసీ ఆర్థిక - మిగతా3లో

మహాన్ న్యూస్

# మళ్లీ జేడీయూ చీఫ్‌గా నీతీశ్ కుమార్ ఎన్నిక

జేడీయూ జాతీయ అధ్యక్షుడిగా నీతీశ్ కుమార్ మళ్లీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కీలకమైన పార్టీ పదవి కోసం కేవలం ఆయన ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు మంగళవారం (మార్చి 24న) ఉదయం 11 గంటలకు ముగిసింది. దీంతో ఆయనే మళ్లీ జేడీయూ జాతీయ అధ్యక్షుడు కావడం ఖరారైంది. ఈమేరకు వివరాలతో జేడీయూ ఓ పత్రికా ప్రకటనను విడుదల చేసింది. మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటలకు నీతీశ్‌కు ఎన్నిక పత్రాన్ని అందించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది. జేడీయూ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, మాజీ రాజ్యసభ ఎంపీ అనీల్ ప్రసాద్ హెగ్డే ఎన్నిక పత్రాన్ని నీతీశ్‌కు ప్రదానం చేస్తారని తెలిపింది. ఈ కార్యక్రమంలో జేడీయూ పార్లమెంటరీ పార్టీ నేత సంజయ్ కుమార్ ఝా, కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ (లలన్ సింగ్), రాష్ట్ర మంత్రి శ్రవణ్ కుమార్, ఇతర సీనియర్ నేతలు పాల్గొంటారని పేర్కొంది.

**వరుసగా నాలుగోసారి జేడీయూ చీఫ్ పదవి**

జేడీయూ జాతీయ అధ్యక్ష పదవికి నీతీశ్ ఎన్నిక కావడం వరుసగా ఇది నాలుగోసారి. ఆయన తొలిసారిగా 2016లో శరద్ యాదవ్ స్థానంలో జేడీయూ అధ్యక్ష బాధ్యతలను చేపట్టారు. ఇక 2019లో రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2023 డిసెంబర్‌లో లలన్ సింగ్ రాజీనామా తర్వాత మూడోసారి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పుడు 2026 మార్చిలో నాలుగోసారి పార్టీ చీఫ్‌గా ఎన్నికయ్యారు.




ఈ కొత్త పదవీకాలం 2028 వరకు కొనసాగుతుంది.

**20 ఏళ్ల సీఎం పదవికి వీడ్కోలు : ఇక జాతీయ రాజకీయాల్లోకి**

మార్చి 16నే రాజ్యసభ ఎంపీగా నీతీశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాజ్యసభకు ఎన్నికైనప్పటికీ, నిబంధనల ప్రకారం మరో ఆరు నెలల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగొచ్చు. కానీ ఆయన ఈ నెలాఖరులోగా సీఎం పదవికి రాజీనామా చేసి, ఏప్రిల్ 10న రాజ్యసభ సభ్యుడిగా బాధ్యతలను స్వీకరించే అవకాశాలు ఉన్నాయి. దీంతో నీతీశ్ 20 ఏళ్ల ముఖ్యమంత్రి పదవీకాలం ముగియనుంది. రాజ్యసభ ఎంపీ పదవిని స్వీకరించడం ద్వారా నీతీశ్ కుమార్ లోక్‌సభ, రాజ్యసభ, విధానసభ, విధాన పరిషత్ ఇలా నాలుగు సభల్లోనూ సభ్యునిగా పనిచేసిన అరుదైన గౌరవాన్ని పొందుతారు.

**మా విన్నపం వల్లే నీతీశ్ నామినేషన్ : సంజయ్ కుమార్ ఝా**

ఇటీవలే జేడీయూ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ కుమార్ ఝా కీలక వ్యాఖ్యలు చేశారు. జేడీయూ జాతీయ అధ్యక్ష పదవి కోసం నీతీశ్ కుమార్ తరఫున తామే నామినేషన్‌ను దాఖలు చేశామని ఆయన వెల్లడించారు. కేవలం పార్టీ నేతల విన్నపం మేరకే మళ్లీ పార్టీ పగ్గాలను చేపట్టేందుకు నీతీశ్ సిద్ధమయ్యారని స్పష్టం చేశారు.

**బిహార్ వికాసం కోసం జేడీయూను నీతీశ్ నడపాలి : రామ్‌నాథ్ ఠాకూర్**

నీతీశ్ కుమారే తమ పార్టీ అధినేత అని జేడీయూ రాజ్యసభ ఎంపీ రామ్‌నాథ్ ఠాకూర్ తెలిపారు. పార్టీ కార్యకర్తల అభీష్టం మేరకే మళ్లీ పార్టీ పగ్గాలను ఆయన చేపడుతున్నారని చెప్పారు. బిహార్ వికాసం కోసం జేడీయూను జాతీయ స్థాయిలో నీతీశ్ నడపాల్సిన అవసరం ఉందన్నారు.

**జేడీయూకు కేసీ త్యాగి గుడ్‌బై**

జేడీయూ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైన సీనియర్ నేత కేసీ త్యాగి మార్చి 17న పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆయన మార్చి 22న రాష్ట్రీయ లోక్ దళ్ (ఆర్ఎల్‌డీ) పార్టీలో చేరారు. కేసీ త్యాగికి ఆర్ఎల్‌డీ చీఫ్, కేంద్ర మంత్రి జయంత్ చౌదరి స్వాగతం పలికారు. తాజాగా కేసీ త్యాగి మీడియాతో మాట్లాడుతూ తనకు, నీతీశ్ కుమార్‌కు ఎలాంటి వ్యక్తిగత గ్యాప్ లేదని తేల్చి చెప్పారు.

# మనది మోదీ వ్యక్తిగత విదేశాంగ విధానంగా మారిపోయింది

పశ్చిమాసియా సంక్షోభం గురించి ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. మన విదేశాంగ విధానం ప్రధాని మోదీ వ్యక్తిగత విదేశాంగ విధానంగా మారిపోయిందని దుయ్యబట్టారు. అంతర్జాతీయ స్థాయిలో ఇదొక హాస్యాస్పదమైన అంశంగా మారిపోయిందని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ భవన ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక, ఇరాన్ వర్సెస్ అమెరికా, ఇజ్రాయెల్? మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఆపేందుకు పాకిస్థాన్ ఒక మధ్యవర్తిగా ఉందని వార్తలు వస్తున్న నేపథ్యంలో రాహుల్, మోదీ సర్కార్?పై విమర్శల వర్షం కురిపించారు. "మన దేశ విదేశాంగ విధానం ప్రధాని మోదీ వ్యక్తిగత విదేశాంగ విధానంగా మారిపోయింది. దీన్ని అందరూ ఓ యూనివర్సల్ జోక్?లా భావిస్తున్నారు. మోదీ ఏం చేయగలరో, ఏం చేయలేరో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్? ట్రంప్?నకు కచ్చితంగా తెలుసు. ప్రధాని రాజీపడితే, మన విదేశాంగ విధానం కూడా రాజీపడినట్లే. ఆయన నిన్న పార్లమెంట్?లో ఏమాత్రం సంబంధం లేని ప్రసంగం చేశారు. వాస్తవానికి ఆయన భారత ప్రధానిగా అనిపించాలి. కానీ ప్రస్తుతం ఆయన ఆ పొజిషన్?లో లేరు. దీని వల్ల ప్రజలు బాధపడాల్సి వస్తోంది. 'ఎల్?పీజీ, పెట్రోల్ ధరలు పెరగడం ఆరంభం మాత్రమే, పరిస్థితి కొవిడ్? లాగా ఉంటుందని' మోదీ అంటున్నారు. కానీ కరోనా సమయంలో ఎంత మంది చనిపోయారో, ఎన్ని విషాధాలు జరిగాయో ఆయన మర్చిపోయారు."

**ఆ చర్చలో పాల్గొనలేను!**

కేరళలో తనకు ఒక కార్యక్రమం ఉన్నందున, పశ్చిమాసియా



ఉద్రిక్తతలపై బుధవారం జరిగే అఖిలపక్ష సమావేశంలో తాను పాల్గొనలేనని రాహుల్ గాంధీ తెలిపారు. "మమ్మల్ని వారు అఖిలపక్ష సమావేశానికి పిలిచారు. అందులో చర్చ జరగాలి. కానీ వాళ్లు ఒక నిర్మాణాత్మకమైన తప్పు చేశారు. వ్యవస్థను నాశనం చేశారు. దానిని సరిదిద్దలేం. ప్రధాని మోదీ కూడా అది చేయలేరు. నేను మీకు రాతపూర్వకంగా ఒక విషయం చెప్పగలను. మోదీ భారతదేశం గురించి, భారత రైతుల ప్రయోజనాల కోసం పనిచేయరు. ఆయన అమెరికా, ఇజ్రాయెల్? చెప్పిందే చేస్తారు" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

**మనల్ని రక్షించడానికి మోదీ సిద్ధంగా ఉన్నారా?**

పశ్చిమాసియా యుద్ధ ప్రభావాలు మన దేశంపై పడే అవకాశం ఉందని, అందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని పార్లమెంట్?లో ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ మండిపడ్డారు. యుద్ధ ప్రభావం నుంచి తప్పించుకోవడానికి మనం సిద్ధపడాల్సింది పోయి, ఆ బాధ్యతను కేంద్రం బయటివారికి అప్పగించిందని, పదేపదే హెచ్చరికలు చేసినా, తగు చర్యలు తీసుకోవడంలో విఫలమైందని ఆయన ఎక్స్ వేదికగా ఆరోపించారు. ఎల్?పీజీ సిలిండర్ల నిరంతర సరఫరా, గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న తమిళులను రక్షించడం, విద్యుత్ కేంద్రాలకు గ్యాస్? సరఫరా కేటాయింపు పరిమితులను పెంచడం మొదలైనవాటిని కోరుతూ మార్చి 11న తాను ప్రధాని మోదీకి ఓ లేఖ రాసిన విషయాన్ని స్టాలిన్ గుర్తు చేశారు.

""పశ్చిమాసియా ఉద్రిక్తతలు మరింత తీవ్రమై, దాని ప్రభావం స్పష్టంగా మనపై పడుతున్న తరుణంలో, ప్రజల అవసరాలకు అనుగుణంగా ఎల్?పీజీ సిలిండర్లు నిరంతరం లభించేలా చేయాలి. గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన తమిళులను రక్షించాలి. విద్యుత్ కేంద్రాలకు గ్యాస్? సరఫరా కేటాయింపులపై ఉన్న పరిమితులను సవరించాలి' అని కోరుతూ నేను మోదీకి లేఖ రాశాను. ఆ మరుసటి రోజే, అంటే మార్చి 12న ప్రతిపక్ష పార్టీలు అన్నీ యుద్ధ ప్రభావాన్ని గురించి కేంద్ర ప్రభుత్వానికి తెలియజేస్తూ నిరసన చేపట్టాయి. అయినప్పటికీ కేంద్రం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో మార్చి 14న తమిళనాడు ప్రభుత్వం స్వయంగా ఒక ఉన్నత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసి, సహాయక చర్యలను ప్రకటించింది" అని స్టాలిన్ పేర్కొన్నారు.

# ఒకే దేశం, ఒకే చట్టం

గుజరాత్ శాసనసభ ఉమ్మడి పౌరస్మృతి (ఖజజ) బిల్లు, 2026ను మంగళవారం ఆమోదించింది. దీంతో దేశంలో యూసీసీ బిల్లును ఆమోదించిన రెండో రాష్ట్రంగా గుజరాత్ నిలిచింది. 2024 ఫిబ్రవరిలో ఉత్తరాఖండ్ సర్కార్ మొదటసారిగా ఈ బిల్లును ఆమోదించింది. ప్రస్తుతం ఆ రాష్ట్రంలో ఉమ్మడి పౌరస్మృతి అమలులో ఉంది. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మంగళవారం యూనిఫాం సివిల్ కోడ్ బిల్లు-2026ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. రాష్ట్రప్రభుత్వం నియమించిన కమిటీ యూసీసీ అమలుపై తుది నివేదికను సమర్పించిన వారం రోజుల తర్వాత ఈ బిల్లును అసెంబ్లీ ముందుకు తీసుకురావడం గమనార్హం. గుజరాత్ అసెంబ్లీలో ఈ ఉమ్మడి పౌరస్మృతి బిల్లుపై చర్చించి, అనంతరం ఓటింగ్ నిర్వహించారు. "ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో అనేక విప్లవాత్మక సంస్కరణలు జరిగాయి. అదే సంప్రదాయాన్ని కొనసాగించేందుకు గుజరాత్‌లో యూసీసీ బిల్లును ప్రవేశపెట్టాం. మతాలు వేర్వేరుగా ఉండవచ్చు. కానీ సత్యం ఒక్కటే. న్యాయం ఒక్కటే. స్వాతంత్ర్యం వచ్చిన ఏడు దశాబ్దాల తర్వాత, దేశంలో ఏకీకృత చట్టాన్ని తీసుకురావడానికి ఒక ప్రయత్నం జరిగింది. ఈ బిల్లు గుజరాత్ పౌరుల ఆకాంక్షలను, సమగ్రతను అనుసంధానించే ఒక గొప్ప ముందడుగు. వివిధ మతాలకు, వర్గాలకు వేర్వేరు నియమాలు ఉండకూడదు. రాజ్యాంగం అందరికీ సమానంగా వర్తించినట్లే, ఈ చట్టం కూడా అందరికీ సమానంగా వర్తిస్తుంది."

**మతంతో సంబంధం లేకుండా!**



ఉమ్మడి పౌరస్మృతి బిల్లు కనుక ఆమోదం పొందితే, మతంతో సంబంధం లేకుండా వివాహం, విడాకులు, వారసత్వం, సహజీవన సంబంధాలు నియంత్రించడానికి ఒక ఉమ్మడి చట్టం అమల్లోకి తీసుకురావచ్చు. మరీ ముఖ్యంగా ఇది సహజీవన సంబంధాలను నమోదు చేసుకోవడానికి, అలాగే అధికారిక ప్రకటన చేసి, వాటిని రుద్దు చేసుకోవడానికి వీలుకల్పిస్తుంది. వాస్తవానికి ఈ బిల్లు బహుభార్యత్వాన్ని నిషేధిస్తుంది. వివాహ సమయంలో వధూవరులు ఇద్దరికీ బతికి ఉన్న జీవిత భాగస్వామి లేకపోతేనే, ఆ పెళ్లి చట్టం ప్రకారం చెల్లుబాటు అవుతుంది.

**ఇది ఎవరెవరికి వర్తిస్తుంది?**

ఈ ఉమ్మడి పౌరస్మృతి బిల్లు కనుక ఆమోదం పొందితే, అది గుజరాత్? రాష్ట్రం మొత్తానికి వర్తిస్తుంది. అంతేకాదు రాష్ట్రం వెలుపల నివసించే గుజరాతీలు కూడా దీని పరిధిలోకి వస్తారు. కానీ, ఇది షెడ్యూల్డ్ తెగలకు, రాజ్యాంగం ప్రకారం, సంప్రదాయ హక్కులకు రక్షణ కలిగి ఉన్న కొన్ని సమూహాలకు వర్తించదు.

**బిల్లులో ఏముంది?**

ఈ బిల్లు వివాహం, విడాకులు, కుటుంబ సంబంధిత విషయాల్లో ముఖ్యమైన మార్పులను తీసుకువస్తుంది.

ఇది వివాహ నమోదుతో పాటు, సహజీవనం చేసేవారి వివరాలను నమోదుచేయడం తప్పనిసరి చేస్తుంది. నమోదు చేసుకోని వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

బలవంతపు పెళ్లి విషయంలో 7 ఏళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు.

7 రోజుల్లోపు వివాహం, విడాకుల వివరాలు నమోదు చేయకపోతే రూ.10వేలు జరిమానా విధిస్తారు.

కోర్టు వెలుపల తీసుకున్న విడాకులు చెల్లవు. ఒక వేళ అలా చేస్తే 3 ఏళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం.

సహజీవన సంబంధాలకు చట్టపరమైన రక్షణ కల్పించేందుకు, సెక్షన్? 384 కింద వాటి నమోదు తప్పనిసరి చేయనున్నారు.

మహిళల గౌరవాన్ని దృష్టిలో ఉంచుకుని, తండ్రి ఆస్తిలో కుమార్తెలకు కూడా, కొడుకుతో సమానమైన హక్కులు లభిస్తాయి.

నికాహ్? హలాల్ లాంటి అమానవీయ పద్ధతులకు ముగింపు పలకనున్నారు.

విమర్శలు ఈ యూసీసీ బిల్లు వల్ల గిరిజనులకు హాని కలుగుతుందని విపక్షాలు చేస్తున్న విమర్శలను ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తోసిపుచ్చారు. అయినప్పటికీ ఈ బిల్లుపై ఆ రాష్ట్రంలో రాజకీయ దుమారు చెలరేగుతోంది.

## ఎన్నికల్లో పోటీ చేయం

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అధికార డీఎంకే పార్టీకి పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ఎంఎన్?ఎం పార్టీ అధ్యక్షుడు, నటుడు కమల్ హాసన్ మంగళవారం? ప్రకటించారు. అయితే ఏప్రిల్ 23న జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేయదని స్పష్టం చేశారు. తాము డీఎంకే నేతృత్వంలోని కూటమి అభ్యర్థులందరికీ ఎలాంటి షరతులు లేకుండా మద్దతు ఇస్తామని వివరించారు. డీఎంకే తమకు కేటాయించిన సీట్ల సంఖ్య తమకు ఆమోదయోగ్యంగా లేదన్నారు. అంతేకాదు డీఎంకే పార్టీ గుర్తైన 'ఉదయించే సూర్యుడు'పై తమ పార్టీ అభ్యర్థులు పోటీ చేయబోరని స్పష్టం చేశారు. మంగళవారం సాయంత్రం సీఎం స్టాలిన్?తో భేటీ అయిన తర్వాత, కమల్? హాసన్ ఈ కీలక ప్రకటన చేశారు. నేటి క్లిష్ట రాజకీయ పరిస్థితుల్లో, డీఎంకే మాకు ఇస్తామని వాగ్దానం చేసిన సీట్ల సంఖ్య మాకు ఆమోదయోగ్యం కాదు. అలాగే ఉదయించే సూర్యుడు గుర్తుపై మా అభ్యర్థులు పోటీ చేయాలన్న సూచన కూడా మా ఎంఎన్?ఎం సభ్యులకు గానీ, నాకు గానీ ఆమోదయోగ్యంగా లేదు. రాజకీయాల్లో ఎన్నిక అనేది కేవలం ఒక భాగం మాత్రమే. అదే అంతిమం కాదు. రాజకీయాల్లో ఎప్పుడూ ఫుల్?స్టాప్ అనేది ఉండదు. దేశ శ్రేయస్సు దృష్ట్యా, గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఎంఎన్?ఎం పార్టీ డీఎంకే నేతృత్వంలోని కూటమిలో చేరింది. కూటమి విజయం కోసం మేము చాలా శ్రమించాం. ఫలితంగా రాజ్యసభలో 'మక్కల్ నీది మయ్యం' గళం వినిపించింది. ఆనాటి నుంచి నేటి వరకు మా ధర్మాన్ని వీడకుండా, కూటమి విజయం కోసం కృషి చేస్తూనే ఉన్నాం." "2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల కోసం సీట్ల పంపకాలు జరిగాయి. అయితే ఈ విషయంలో సీఎం స్టాలిన్?, డీఎంకేలోని ఇతర నాయకులు, మా మీద ప్రేమ, గౌరవం, స్నేహపూర్వక ధోరణితో వ్యవహరించారు. కానీ మాకు తగిన సంఖ్యలో సీట్లు కేటాయించలేకపోయారు.

## పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులను గమనిస్తున్నాం

పశ్చిమాసియా యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన ఇంధన సంక్షోభం ఏర్పడిందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. భారత్‌లో కూడా పరిస్థితి ఆందోళనకరంగానే ఉందన్నారు. పశ్చిమాసియా యుద్ధంతో ఏర్పడిన పరిస్థితులు, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ప్రధాని మోదీ రాజ్యసభలో ఓ ప్రకటన చేశారు. యుద్ధం వాణిజ్య మార్గాలపై ప్రభావం చూపడమే కాకుండా పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందన్నారు. పశ్చిమాసియా యుద్ధం ప్రభావం దేశంపై సాధ్యమైనంత వరకు తక్కువ ఉండేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు.

వర్తమాన సంక్షోభం ప్రపంచ ఆర్థికవ్యవస్థపై ప్రభావం చూపింది. పశ్చిమాసియాలో జరిగిన నష్టం నుంచి తేరుకోవటానికి ప్రపంచానికి చాలా సమయం పట్టనుంది. భారత్‌పై తక్కువ ప్రభావం ఉండేలా నిరంతరం ప్రయత్నాలు చేస్తున్నాం. స్వల్ప, మధ్య, దీర్ఘకాల ప్రభావాలపై యుద్ధప్రాతిపదికన పనిచేస్తోంది. కరోన సమయంలో ఎంపవర్ గ్రూప్‌లను ఏర్పాటు చేసినట్లుగానే ఏడు గ్రూప్‌లను ఏర్పాటు చేశాం. ఈ గ్రూప్‌లు సప్లయి సరఫరా, పెట్రోల్, డీజిల్, ఫర్టిలైజర్, గ్యాస్, ధరల పెరుగుదల అంశాలపై త్వరగా నిర్ణయం తీసుకునేలా పనిచేస్తాయి. ఎరువుల సరఫరాకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అన్నిచర్యలు తీసుకుంది. ఈ పరీక్షా సమయాన్ని అధిగమించేందుకు రాష్ట్రాల తోడ్పాటు ఎంతో అవసరం. ఈ సంక్షోభ సమయంలో పేదలు, కార్మికులు, వలసదారులపై తీవ్రప్రభావం పడుతుంది. అందువల్ల పీఎం గరీభ్ కల్యాణ్ అన్న యోజన ప్రయోజనం సమయానికి అందించాలి. వలస ప్రజలు పనిచేసే చోటవారి ఇబ్బందులను దూరం చేసేందుకు రాష్ట్రప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. ఈ సమయంలో బ్లాక్‌మార్కెటింగ్‌కు పాల్పడేవారు యాక్టివ్ అవుతారు. ఇలాంటి ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలి.

పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులను గమనిస్తున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడించారు. గల్ఫ్ దేశాల్లో యుద్ధం వల్ల అనేక సమస్యలు వస్తున్నాయని, దేశంలో ముడిచమురు, గ్యాస్, ఎరువుల రవాణాకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మనకు ఎక్కువగా గల్ఫ్ నుంచే ముడిచమురు, గ్యాస్ వస్తోందని, ఆ దేశాలతో నిరంతరం చర్చలు జరుపుతున్నామని చెప్పారు. గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న వారిని సురక్షితంగా తీసుకొచ్చామని పేర్కొన్నారు.

"పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమై మూడు వారాలకు పైగా గడిచింది. పశ్చిమాసియాలో యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఇంధన సంక్షోభానికి దారితీసింది. భారతదేశానికి కూడా ఆందోళనకరంగా మారింది. వాణిజ్య మార్గాలపై ప్రభావం చూపడమే కాకుండా పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. భారతీయుల భద్రతే ప్రథమ ప్రాధాన్యతగా తీసుకున్నాం. ముడిచమురు, ఎల్‌పీజీని దిగుమతి చేసుకుంటున్నాం. ప్రస్తుతం మనకు సరిపడా నిల్వలు ఉన్నాయి. ముడిచమురు, గ్యాస్, ఎరువుల రవాణాకు ఆటంకం లేకుండా చర్యలు. మన నౌకలు సురక్షితంగా భారత్‌కు చేరేలా జాగ్రత్తలు తీసుకున్నాం. గత 11 ఏళ్లలో వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలను సుమారు 53 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి పెంచాం. ప్రస్తుతం 65 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. ఇంకా గత దశాబ్ద కాలంలో భారత రిఫైనరీ సామర్థ్యం కూడా వేగంగా పెరుగుతోంది. భారత్? వద్ద సరిపడా ముడి చమురు నిల్వలు ఉన్నాయని సభతో పాటు దేశమంతటికి చెబుతున్నాను."

"గల్ఫ్ దేశాల్లో సుమారు కోటి మంది భారతీయులు పనిచేస్తున్నారు. భారతీయుల జీవనోపాధికి రక్షణ కల్పించడం అత్యంత ఆందోళన కలిగించే అంశం. హర్మూజ్ జలసంధిలో అనేక నౌకలు చిక్కుకున్నాయి. నిలిచిపోయిన నౌకల్లో భారతీయ సిబ్బంది చాలామంది చిక్కుకున్నారు. క్లిష్ట సమయంలో అంతా ఒక్కటై చర్చించడం అత్యావశ్యకం. ఎంత క్లిష్టమైన సమస్యకైనా పరిష్కారం ఉంటుంది. సమస్యకు చక్కని పరిష్కారమే కీలక అంశం. శాంతియుత పరిష్కారం వైపు అన్ని పక్షాలను కోరుతున్నాం. అన్ని సమస్యలకు ఏకైక పరిష్కారం చర్చలు, సంప్రదింపులు. యుద్ధం మొదలైన నాటి నుంచి రెండు విడతల్లో పశ్చిమాసియాలోని అనేక దేశాల అధినేతలతో ఫోన్?లో మాట్లాడాను. గల్ఫ్ దేశాలతో పాటు ఇరాన్?, ఇజ్రాయెల్?, అమెరికా దేశాలతో సంప్రదింపులు జరుపుతున్నాం." అని నరేంద్ర మోదీ తెలిపారు.

"ఈ సమస్యకు వీలైనంత త్వరగా శాంతియుత పరిష్కారానికి అని రకాలుగా భారత్ ప్రయత్నిస్తోంది. ఇలాంటి సంక్షోభ సమయంలో దేశంలో పౌరులతో పాటు విదేశాల్లోని భారతీయులను సురక్షితంగా ఉంచడం మా ప్రథమ కర్తవ్యం. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు సుమారు 3.75లక్షల మందికి పైగా విదేశాల్లోని భారతీయులను సురక్షితంగా తీసుకువచ్చాం. ఒక్క ఇరాన్? నుంచే వెయ్యికి పైగా భారతీయ పౌరులు వచ్చారు. ఇందులో 700 మంది మెడిసిన చదువుతున్న యువత ఉన్నారు. మా దౌత్యం ద్వారా యుద్ధ పరిస్థితుల్లోనూ నౌకలు సురక్షితంగా వచ్చేలా ప్రయత్నాలు చేపట్టాం. చర్చల ద్వారానే సమస్య పరిష్కారానికి భారత్ కృషి చేస్తోంది." అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

## పురుషులకూ ఫ్రీ బస్సు ప్రయాణం రేషన్ కార్డుదారులకు రిఫ్రిజిరేటర్లు అన్నాడీఎంకే సంచలన హామీలు

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల వేళ విపక్ష అన్నాడీఎంకే పార్టీ సంచలన హామీలను ప్రకటించింది. తాము ఎన్నికల్లో గెలిస్తే, రైస్ రేషన్ కార్డు ఉన్న వాళ్లందరికీ ఉచితంగా రిఫ్రిజిరేటర్లను పంపిణీ చేస్తామని వెల్లడించింది. మహిళలలాగే పురుషుల కోసం ఉచిత బస్సు ప్రయాణ స్కీంను అమల్లోకి తెస్తామని తెలిపింది. మంగళవారం చెన్నైలోని అన్నాడీఎంకే ప్రధాన కార్యాలయంలో ఎన్నికల మేనిఫెస్టోను పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కే పళనిస్వామి విడుదల చేశారు. రైస్ కేటగిరీ రేషన్ కార్డులు ఉన్నవాళ్లకు ప్రతినెలా ఉచితంగా 1 కేజీ పప్పు, 1 లీటర్ వంటనూనెను కూడా అదనంగా ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. గృహిణుల ఇంటి పనిభారాన్ని తగ్గించే ఉద్దేశంతోనే ఉచితంగా రిఫ్రిజిరేటర్లను పంపిణీ చేయాలని నిర్ణయించామని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కే పళనిస్వామి తెలిపారు. అర్హులైన కుటుంబాలకు ఏటా 3 ఉచిత ఎల్‌పీజీ సిలిండర్లు, జల్లికట్టు క్రీడను ఆడే క్రమంలో ఎవరైనా చనిపోతే బాధిత కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా అనే హామీలను తాము గతంలోనే ప్రకటించామని ఆయన గుర్తుచేశారు. మహిళలకు ప్రతినెలా రూ.2వేల ఆర్థికసాయం, రాష్ట్రంలోని 5 లక్షల మంది వర్కింగ్ ఉమెన్స్‌కు రూ.25వేల రాయితీతో అమ్మ టూవీలర్లు, విద్యార్థినులు బ్యాంకుల నుంచి తీసుకున్న విద్యా రుణాల మాఫీ, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువుల నెలవారీ పెన్షన్లు రూ.2వేలకు పెంపు, గ్రామీణ ఉపాధి పథకం పనిదినాలు 150 రోజులకు పెంపు, పన్నుభారం, ధరల మంటను తట్టుకునేందుకు ప్రతీ కుటుంబానికి రూ.10వేల వన్ టైం గ్రాంట్‌ను అందిస్తామనే హామీలను ఇంతకుముందే ప్రకటించామని కే పళనిస్వామి తెలిపారు. అమరులైన, దివ్యాంగులైన సైనికుల కుటుంబీకులను కారుణ్య నియామకాల్లో అవకాశాన్ని కల్పిస్తామన్నారు. కాగా, అన్నా డీఎంకే మేనిఫెస్టోలో దాదాపు 297 హామీలు ఉన్నాయి.

**కమీషన్, కలెక్షన్, కరప్షన్ నినాదాలతో డీఎంకే పాలన**

"కమీషన్, కలెక్షన్, కరప్షన్ అనే నినాదాలతో డీఎంకే ప్రభుత్వం రాష్ట్రాన్ని పాలిస్తోంది. దోపిడీ చేస్తోంది. గత ఐదేళ్ల డీఎంకే నిరంకుశ పాలనలో తమిళనాడు ప్రజలు తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. కీలుబొమ్మ లాంటి అసమర్థ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ వల్ల రాష్ట్రం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంది. అమలు చేయడం సాధ్యం కాని హామీలను ఇచ్చి గత ఎన్నికల్లో డీఎంకే గెలిచింది. వాళ్లు ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చారు. డీఎంకే హయాంలో రాష్ట్రంలోని అన్ని శాఖలు, విభాగాల్లో అవినీతి, లంచగొండితనం బలంగా పాతుకుపోయాయి. దీంతో ప్రజలు తీవ్ర నిరాశకు, ఆవేదనకు గురయ్యారు. పాలనా వైఫల్యం వల్ల శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి. హత్యలు, దొంగతనాలు, మహిళలపై లైంగిక వేధింపులు, డ్రగ్స్ సప్లై పెరిగిపోయాయి. దీంతో తమిళనాడు తీవ్రంగా దెబ్బతింది. డీఎంకే పాలనలో విద్యుత్ ఛార్జీలు, ఆస్తి పన్ను, తాగునీటి పన్ను, మురుగు నిర్వహణ పన్ను, ప్రొఫెషనల్ ట్యాక్స్, చెత్త ట్యాక్స్ వంటివన్నీ పెరిగాయి. నిత్యావసరాలు, నిర్మాణ రంగ మెటీరియల్స్ ధరలు పెరిగాయి" అని ఇంగ్లిష్, తమిళ భాషల్లో విడుదల చేసిన అన్నాడీఎంకే ఎన్నికల మేనిఫెస్టోలో ప్రస్తావించారు. అన్నా డీఎంకే దిగ్గజ నాయకురాలు, దివంగత సీఎం జయలలిత కూడా గతంలో ఇదే విధమైన జనాకర్షక హామీలతో జనం మనసులను గెల్చుకున్నారు. 2011 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఉచిత ఫ్యాన్లు, ఉచిత మిక్సీలు, ఉచిత గ్రైండర్లు వంటి హామీలను అన్నా డీఎంకే ఎన్నికల మేనిఫెస్టోలో జయలలిత చేర్చారు.

మహాన్ న్యూస్

# ఓ ఆర్ ఆర్ రైతులకు 2013 భూసేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం చెల్లించాలి.

రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు వి. కృష్ణయ్య డిమాండ్

ఎన్టీఆర్ జిల్లా నందిగామ మహాన్ న్యూస్ ఇంచార్జ్ నందిగామ నియోజకవర్గం ఔటర్ రింగ్ రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూసేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు వి. కృష్ణయ్య డిమాండ్ చేశారు. కంచికచర్ల వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో మంగళవారం సాయంత్రం కంచికచర్ల వీరులపాడు మండలాల ఓఆర్ఆర్ రైతుల సమావేశం గంగిరెడ్డి రంగారావు అధ్యక్షతన జరిగింది. సమావేశాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి కృష్ణయ్య మాట్లాడుతూ వారసత్వం గా వస్తున్న విలువైన భూములు కోల్పోతున్న రైతులకు బహిరంగ మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని, గ్రామ సభలు పెట్టి రైతుల అభిప్రాయాలు సేకరించాలని, రైతుల వ్యక్తిగత అభిప్రాయాలకు విలువ ఇవ్వాలని కోరారు. రైతుల హక్కులను కాపాడాలని, భూములు కోల్పోతున్న రైతులకు భూములు ఇచ్చిన తర్వాత ఆకుటుంబం సంతోషంగా ఉండాలని ఆ విధంగా ప్రభుత్వం రైతులకు మేలు చేయాలని కోరారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డివి కృష్ణ మాట్లాడుతూ రైతుల ఉద్యమాల ద్వారానే హక్కులు కాపాడబడతాయన్నారు. రైతులు ఉద్యమిస్తేనే విజయం సాధ్యమవుతుందని, అందుకు రైతులు గ్రామాల వారిగా సంఘటితమవ్వాలన్నారు. భూములు కోల్పోయిన రైతులతో పాటు వ్యవసాయ కార్మికులు అందరూ సంఘటితమై కమిటీలుగా ఏర్పడి హక్కుల కోసం పోరాడాల్సి ఉందన్నారు. గ్రామాలలో రైతులందరినో కలుపుకొని భూములతో పాటు తమ అభివృద్ధి కూడా పోతుందని వారికి తెలియచేసి నష్టపరిహారం కోసం డిమాండ్ చేయాల్సి ఉందన్నారు. గ్రామాల వారిగా మండలాల వారీగా కమిటీలు ఏర్పడిన తర్వాత రైతులందరూ సమైక్యమై ఆర్డిఓ కలెక్టర్ కార్యాలయాలకు పాదయాత్రలు చేపట్టి తమ నిరసన వ్యక్తం చేసి హక్కులు సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులు రైతులను మభ్యపెట్టి భూములు స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా భూములు కోల్పోతున్న పలువురు రైతులు తమ సమస్యలను రైతు సంఘం నాయకుల దృష్టికి తీసుకు



వచ్చారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకులు పి వి ఆంజనేయులు, కోట కళ్యాణ్, గోపి నాయక్, చాట్ల రవి, ఓ ఆర్ ఆర్ లో భూములు కోల్పోతున్న రైతులు గంగిరెడ్డి రంగారావు, బుడ్డి వీరప్రసాద్, నన్నపనేని శివరామ కృష్ణ, కాపా శ్రీనివాసరావు,మల్లెల సుబ్బారావు, బుడ్డి రామకృష్ణ, బోదెడ్ల శ్రీనివాసరావు, రాయల సురేష్, మంగళపూడి ప్రసాదరావు, చెన్నుపాటి రాధాకృష్ణ, నన్నపనేని లక్ష్మీ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## కంచికచర్ల పట్టణం లో పలువురికి నివాళి అర్పించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు.

ఎన్టీఆర్ జిల్లా / కంచికచర్ల టౌన్ :



కంచికచర్ల పట్టణం లో న్యూస్ రిపోర్టర్ బచ్చు వెంకటేశ్వరావు(దీఎ=) గారి అకాల మరణానికి చింతిస్తూ ఆయన బౌతిక కాయనికి మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు పార్టీ నాయకుల తో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. మరియు పార్టీ నాయకురాలు పానకాల లక్ష్మి గారి భర్త భద్రం గారి బౌతిక కాయనికి మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు, పూలమాలలు వేసి నివాళి అర్పించారు, అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతిని తెలియజేసారు.


## భగత్ సింగ్ 95 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన కామ్రేడ్స్.




**మ హన్ న్యూస్( 23 మార్చింది).. ప్రతినిధి రవీందర్ గౌడ్ కుర్ర.** గాంధీనగర్ పారిశ్రామికవాడలో ఎం సి పి ఐ యు పార్టీ ఎం ఆర్ స్వామి ఆధ్వర్యంలో భగత్ సింగ్ 95వ వర్ధంతి కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ వనం సుధాకర్, కేంద్ర కమిటీ సభ్యులు చంద్రశేఖర్ హాజరైనారు. దేవిధంగా స్థానికంగా ఉన్న స్కూలు ఉపాధ్యాయులు విద్యార్థులు కూడా పాల్గొన్నారు. భగత్ సింగ్ అభిమానులైన కామ్రేడ్స్ దశరథ సింగ్ భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా జెండా పతవిశీకరణ చేశారు. కేంద్ర రాష్ట్ర ఎం సి పి ఐ యు నాయకులు మాట్లాడుతూ, అతి చిన్న వయసులోనే భగత్ సింగ్ తన ప్రాణాన్ని దేశానికి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ఏరియాల నుండి కామ్రేడ్స్ పాల్గొని భగత్ సింగ్ వర్ధంతిని జయప్రదం చేసినారు.

## స్వర్గీయ ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ ఆవిష్కరణ గౌరవ అతిథి శ్రీ కొలను హనుమంత రెడ్డి కాంగ్రెస్.

**మ హన్ న్యూస్ మార్చి 24 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** తెలంగాణ సిద్ధాంతకర్త ఆరు దశాబ్దాల ఉద్యమ ప్రదిత, అపర మేధావి, తెలంగాణ జాతిపిత పేరుగాంచిన స్వర్గీయ కీర్తిశేషులు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ గారి జ్ఞాపకార్థంగా ప్రగతి నగర్ లోని అలీఫ్ సర్కిల్ లో నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపాన మహా ఉత్సవం ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలను హనుమంత రెడ్డి గారు విగ్రహాన్ని ఆవిష్కరించి అనంతరము పూలమాల అర్పించి ఘన నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా హనుమంత రెడ్డి మాట్లాడుతూ ఆచార్య శ్రీ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించి తన జీవితాన్ని ప్రజల కోసం అంకితం చేసిన మహానుభావుడని కొనియాడారు. ఆయన చూపిన



మార్గంలో నడుచుకుంటూ తెలంగాణ అభివృద్ధికి కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కంచికచర్ల పట్టణం లో పలువురికి నివాళి అర్పించిననందిగామ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు

ఎన్టీఆర్ జిల్లా / కంచికచర్ల టౌన్ :



ఎన్టీఆర్ జిల్లా నందిగామ మహాన్ న్యూస్ ఇంచార్జ్ నందిగామ నియోజక వర్గం కంచికచర్ల పట్టణం లో న్యూస్ రిపోర్టర్ బచ్చు వెంకటేశ్వరావు(దీఎ=) గారి అకాల మరణానికి చింతిస్తూ ఆయన బౌతిక కాయనికి మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పార్టీ నాయకుల తో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. మరియు పార్టీ నాయకురాలు పానకాల లక్ష్మి గారి భర్త భద్రం గారి బౌతిక కాయనికి మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పూలమాలలు వేసి నివాళి అర్పించారు, అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతిని తెలియజేసారు.

## హెల్త్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలి

**మహాన్ న్యూస్,దుబ్బాక :మర్చి 24:**



ఉచిత హెల్త్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్ తెలిపారు.సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామం లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 2026 మార్చి 25న ఉదయం 10గంటల నుండి12,గంటల వరకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ వైద్య శిబిరానికి స్త్రీల వ్యాధులకు సంబంధించిన వైద్య నిపుణులు, చిన్నపిల్లల వ్యాధులకు, సాధారణ వ్యాధులకు, ఎముకల వ్యాధులకు, కంటి సంబంధిత వ్యాధులకు, దంత సంబంధిత వ్యాధుల వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని, కావున సర్పంచులు,ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజలు, పాల్గొనగలరని కోరారు.

## జర్నలిస్టుల పట్ల ప్రభుత్వ వైఖరి సరైంది కాదు.!

– ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వైనం



**మహాన్ న్యూస్,దుబ్బాక, మార్చి 24:** జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణినికి నిరసనగా టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తలపెట్టిన ఛలో సమాచార భవన్ కార్యక్రమానికి జర్నలిస్ట్ మిత్రులందరూ భారీ సంఖ్యలో తరలి రావాలని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు సత్తు మహిపాల్ రెడ్డి మంగళవారం తెలిపారు. హలో జర్నలిస్ట్....చలో హైదరాబాద్ అనే నినాదంతో కలం గలశీ ఒక్కటై జర్నలిస్టులంతా కదలాలని పిలుపు నిచ్చారు.జర్నలిస్టుల సంక్షేమానికి బడ్జెట్ కేటాయించాలని, చిన్న మధ్యతరహా పత్రికల అడ్వర్టైజ్మెంట్ బకాయి బిల్లులను వెంటనే విడుదల చేయాలని,అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలంటూ, అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే ఇవ్వాలంటూ, సీనియర్ ర్నలిస్టులకు పెన్షన్ ఇవ్వాలని,చిన్న మధ్య తరహా పత్రికలను ఎంపానల్ మెంట్ జాబితాలో చేర్చాలనే పలు డిమాండ్లతో చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

## కూటమి ప్రభుత్వంలో రైతులు పండించిన పుల్ల శెనగ ఇతర పంటలను కొనుగోలు



చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఆ నెపాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పై మోపటం వారి చేతకానితనానికి నిదర్శనమని మండల పార్టీ కన్వీనర్ ఆవుల రమేష్ బాబు, మాజీ జెడ్పిటిసి సభ్యులు కోటేరు ముత్తారెడ్డి పేర్కొన్నారు వీరు లపాడు మండలం పెద్దాపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండలం పరిధిలో పుల్ల శనగ కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై మాజీ సొసైటీ అధ్యక్షులు రైతులతో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందిగామ నియోజవర్గంలో పూల శెనగ పండించిన రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం నియోజకవర్గ పాలకులు విఫలమై ఆ నెపాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీపై మోపటం వారి పనితీరుకు నిదర్శనం అన్నారు నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు, శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రైతులు పండించిన పెసర, మొక్కజొన్న, పుల్ల సెనగ, ఇతర పంటలను కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు చేసి 15 రోజుల్లోనే రైతుల ఖాతాలో నగదు జమ చేసిన ఘనత ఆనాటి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వందని పేర్కొన్నారు రబీ, ఖరీఫ్ లో పండిన పంటలను కూటమి ప్రభుత్వం కొనుగోలు చేయాలని మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు కంచికచర్ల మార్కెట్ యార్డ్ లో ఉన్న పెసర, తదితర పంటలను పరిశీలించి ప్రభుత్వం రైతులను ఆదుకోకపోతే మార్కెట్ యార్డు ను ముట్టడించడం జరుగుతుందని పేర్కొన్న అనంతరం కొంతమేర రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వంలో మండల పరిధిలో ఉన్న వ్యవసాయ సహకార పరపతి సంఘం లో పుల్ల సెనగ కొనుగోలు కేంద్రాలు ఇవ్వడం జరిగిందని కానీ రైతులు పండించిన పూల సెనగ కొనుగోలు చేయడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల నుంచి అక్రమంగా 300 రూపాయలు క్వింటాకు వసూలు చేస్తున్నారని అయినప్పటికీ రైతులు పండించిన పంటను కొనుగోలు చేయకుండా వారు తప్పును వేరే పార్టీపై మోపటం ఎంతవరకు సమంజసమన్నారు పెద్దాపురం గ్రామంలో గడచిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో గ్రామాభివృద్ధే ధ్యేయంగా రైతు భరోసా కేంద్రం, గ్రామ సచివాలయం, హెల్త్ సెంటర్, హెల్త్ క్లినిక్ సెంటర్,అభయాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణం చేపట్టడం జరిగిందని గ్రామంలో తెదేపా నాయకుడు అభివృద్ధి నిరోధక శక్తి గామారి ప్రతిదానిపై ఫిర్యాదు చేయటం నీచ రాజకీయానికి పరాకాష్ట అన్నారు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో రైతుల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని పకృతి వైపరీత్యాలు సంభవిస్తే రైతులు ఆర్థికంగా చితికి పోతారని పంటల బీమా పథకం ద్వారా పార్టీలకు అతీతంగా పంట నష్టపోయిన ప్రతి రైతుకి నష్టపరిహారం అందించిన ఘనత ఆనాటి ప్రభుత్వం అని తెలిపారు ఎప్పటికైనా తెదేపా నాయకులు ప్రతిపక్ష పార్టీపై నెపం వేయకుండా రైతులు పండించిన ప్రతి పంటను కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షులు జంగా కోటిరెడ్డి, ఆవుల ప్రసాదు, సర్పంచి చలమల దుర్గయ్య,ఎంపీటీసీ సభ్యులు ఇప్పల సత్యనారాయణ రెడ్డి, రైతులు కోట సంగయ్య, మట్టూరి సాయిబాబు. ఎడ్లపల్లి సత్యనారాయణ పలు రైతులు పాల్గొన్నారు.

## సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ కూన శ్రీశైలం గౌడ్ చేతుల మీదుగా( కాంగ్రెస్).



**మ హన్ న్యూస్ మార్చి 24 మేడ్చల్ జిల్లా ప్రతినిధి రవీందర్ గౌడ్ కుర్ర.** కుత్బుల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన బాధితులు ఎనిమిది మందికి మంజూరైన నాలుగు లక్షల 50 వేల విలువైన రూపాయల చెక్కులను ఈరోజు షాపూర్ నగర్ నివాసంలో అనారోగ్య కారణంగా చికిత్స పొందిన బాధితుల పేర్లు రాజేష్, కుమార్, లావు ప్రసన్న, శ్రీలేఖ, ముద్దుల బాబు, మహమ్మద్ హుస్సేన్, మాధవి, చిన్న స్వామి, విశాలాక్షి గార్లకు మంజూరైన చెక్కులను మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ నిధులు ముఖ్యమంత్రి సహాయ నిధుల నుండి మంజూరైనవి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ బచ్చు వెంకటేశ్వరరావు (దీఎ=)గారి బౌతిక కానికి నివాళి అర్పించిన మీాజ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ గారు.



కంచికచర్ల పట్టణం లో జర్నలిస్ట్ బచ్చు వెంకటేశ్వరరావు దీఎ= గారి అకాల మరణానికి చింతిస్తూ, ఆయన బౌతిక కాయనికి మీాజ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ గారు పార్టీ నాయకులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి సానుభూతి తెలియజేశారు.

మహాన్ న్యూస్

# స్వర్గీయ మురార్జీ దేశాయ్ గారు 1977లో జనతా ప్రభుత్వం లో ప్రమాణ స్వీకారం చేసింది ఈ రోజే

మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల
నర్సింహా గౌడ్ మహేశ్వరం

1977 మార్చ్ 24వ తేదీన అప్పటి జనతా ప్రభుత్వంలో ప్రధానమంత్రిగా పదవి చేపట్టిన స్వర్గీయ స్వాతంత్ర సమరయోధులు మరియు సుపరిపాలన అందించిన గొప్ప వ్యక్తి మొరార్జీ దేశాయ్ గారు అని చెప్పడానికి సంతోషిస్తున్నాను మరియు వారి యొక్క పాలన అందరికీ అందుబాటులో నిత్యవసర వస్తువులు కానీ పప్పులు, ఉప్పులు మరియు బియ్యమే గాని మంచి నూనె గాని వివిధ రకాల నిత్యావసర వస్తువులు చాలా అందుబాటు ధరలో ఉండినయి అప్పుడు నేను చాలా యుక్త వయసులో ఉన్నాను ప్రతి పేదవాడు మూడు పూటలా పస్తులు ఉండకుండా అందుబాటులో అందించిన గొప్ప వ్యక్తి అప్పుడు నేను యుక్త వయసులో ఉన్నాను అప్పుడు నేను చిప్పలపల్లిలో గుడిసె వేసుకొని ఆయిల్ ఇంజన్ 20హ్హ్రజూ ఇంజన్ తో వడ్ల గిర్నిమరియు పిండి గిర్ని నడిపించినాను అప్పుడు మంచి నూనె మూడు రూపాయల అరవై పైసల కిలో మరియు చక్కెర ఒక్క రూపాయి 70 పైసలు ఉండినది ఈ యొక్క వస్తువులు నేను మహేశ్వరంలోని లింగం సేటు కిరాణా షాపులో తెచ్చినాను అప్పటి ప్రభుత్వాలు అప్పటి అభివృద్ధి సంస్కరణలు మల్ల ఈ జన్మలో నేను చూడను ప్రస్తుతం నా యొక్క వయసు 71 సంవత్సరములు అన్ని అనుభవించి అన్ని కళ్ళతో చూసి చెవులతో విని మనసుతో మాట్లాడిన కర్నాటి మనోహర్ అని అందరికీ తెలియజేస్తున్నాను కొన్ని విషయాలు సమయం వచ్చినప్పుడు పది మందితో పంచుకోవాలని స్వర్గీయ మా అమ్మ మా నాయన గారు నాతో చెప్పిన విషయాలు స్వర్గీయ కర్నాటి చంద్రయ్య గారు మరియు స్వర్గీయ కర్నాటి సుక్కమ్మ గారు నాతో చెప్పిన విషయం నేను అందుకే పదిమందికి తో పంచుకుంటున్నాను మరియు అప్పుడు అప్పటి జనతా ప్రభుత్వంలో స్వర్గీయ అటల్ బిహారీ వాజ్పేయి గారు విదేశాంగ మంత్రిగా ఉండిన సమయంలో వాజ్పేయి గారు అప్పుడు బడుగు బలహీన వర్గాలకు మరియు ముఖ్యంగా మైనారిటీ ముస్లిం సోదరులను అప్పుడు హైదరాబాద్ పాత పట్టణంలో చాలా బీద పరిస్థితిలో ఉండినరు వాజ్పేయి గారి దయవలన వారి యొక్క సహాయ సహకారాల వలన అప్పటి ముస్లిం యువకులు ఉచితంగా పాస్పోర్టు అందించి అందరిని ముఖ్యంగా బార్కస్ లో ఉన్నటువంటి ముస్లిం యువతులను యువకులను మరియు పాత పట్టణం నుండి కొన్ని వందల మందిని అరబ్ కంట్రీలకు పంపించిన ఘనుడు స్వర్గీయ అటల్ బీహార్ వాజ్పేయి గారికి చెందుతుంది ఎందుకనగా ఇది అంతా నా కళ్ళ ముందు జరిగిన విషయాలు చాలామంది నా స్నేహితులు ముస్లిం మైనార్టీలు యువతి యువకులు అందరు కూడా అరబ్ దేశాలకు పోయి అందరు కూడా కోటీశ్వరులు అయినారని చెప్పడానికి సంతోషిస్తున్నాను అందరు కూడా నా మిత్రులు నా స్నేహితులు మా ఊరి నుండి చాలామంది అరబ్ కంట్రీ కు వెళ్ళినారు అని చెప్పడానికి సంతోషిస్తున్నాను అందరిని కూడా మరొకసారి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటున్నాను 1978 లో చాలామంది ముస్లిం యువతీ యువకులు యూఏఈ మరియు ఇతర దేశాలకు వెళ్ళినారు అప్పుడు వాళ్లు ఒక కే షీటును పంపిస్తే ఆ యొక్క కే షీటును ఒక ఊరిలో ఒక టేప్ రికార్డులో వేసుకొని ఊరందరమూ విని ఆనందించిన రోజులు ఇప్పటికీ నాకు జ్ఞాపకం ఉన్నది అప్పుడు మా ఊర్లలో మా పల్లెల్లో భేదాభిప్రాయాలు లేకుండే ఒకరి ఇంటిలో ఒకరు భోజనం చేసేవాళ్లం ముస్లిం పండగలు వస్తే వాళ్లు షర్భుర్ మా మరియు అత్తరు అందించి వెళ్లేవారు మరియు మా హిందువుల పండుగలో మేము కూడా వారికి నా ఇంటి నుండి మురుకులు మరియు వడలు పూరీలు మరియు వాడప్పలు ఇంటికి తీసుకువెళ్లి ఇచ్చేవాళ్లం వారు కూడా మా ఇంటికి వచ్చి ఇచ్చేవారు ఆ పాత రోజులు ఆ పాత జ్ఞాపకాలు రోజు ఒకసారి స్మరించుకోవాలని నా యొక్క గురువుగారు స్వర్గీయ సయ్యద్ ఇసాక్ అలీ గారు నాతో చెప్పిన విషయాలు ఇప్పటికీ నా చెవిలో మారుమోగుతున్నది ఎందుకనగా నేను 24/7 వారి ఇంటిలోనే ఉండేవాడిని వాళ్ళ ఇంటిలోనే తినేవాడివి ఎందుకనగా ఇసాక్ అలీ గారు నా గురువు నా నాయన స్వర్గీయ కర్నాటి చంద్రయ్య గారు ఇసాక్ అలీ కి గురువు నా యొక్క గురువు సయ్యద్ ఇసాకలి సన్ ఆఫ్ హైదర్ అలీ మొకం మహేశ్వరం గారు మరియు నా యొక్క పాత స్నేహితులు ముస్లిం సోదరులు నాకు అత్యంత స్నేహితుడు మొదటి వరుసలో ఉండువాడు అబ్దుల్ హాఫీజ్ రెండవ వరుసలో స్వర్గీయ అబ్దుల్ గఫార్ మూడవ వరుసలో అబ్దుల్ నయీమ్ మరియు నాకంటే పెద్దవారు అబ్దుల్ సత్తార్ వీరు ప్రముఖ కాంగ్రెస్ నాయకులు ఆ జమానాలో రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఏజీ కృష్ణ గారు ఉండిన సమయంలో అబ్దుల్ సత్తార్ గారు జిల్లా పరిషత్ లో కోఆప్షన్ మెంబర్గా విధులు నిర్వహించినారు అది ఇప్పటికి ఎప్పటికీ నేను మర్చిపోలేను మరియు ఆ జమానాలు కులమత బేధాలు లేకుండా హిందూ ముస్లింలని బేధాప్రాయ లేకుండా

మొరార్జీ దేశాయి



4వ భారత ప్రధానమంత్రి

మొదటి వరుసలో ఉండువాడు షేక్ అబుబకర్ మరియు హబీబుద్దీన్ దొర వీరందరూ కూడా శివగంగ దేవాలయంలో పూడిక తీసే సమయంలో నాకు వీరు పూర్తిగా సహాయ సహకారాలు అందించినారు అని చెప్పడానికి సంతోషిస్తున్నాను మరి నేటి యువత నేటి ముస్లిం యువకులు వారికి ఒక 40 సంవత్సరముల చరిత్ర తెలియక వారు ఏదో వాగుతున్నారు మీరు ఒకసారి మీ పెద్దలతో విచారించండి అప్పుడు మహేశ్వరాన్ని అందరం కూడా అభివృద్ధి పరుచుకుందాం మీ కర్నాటి నా యొక్క పాత జ్ఞాపకాలు నేను ఇప్పటికీ కూడా ప్రతిరోజు ప్రతిదినము అనుదినము అనుక్షణం ప్రతి దినము ప్రతిక్షణం ప్రజల కోసం పరితపిస్తూ పాత జ్ఞాపకాలను పాత రోజులను పాత మనుషులను పాత గురువులను పాత స్నేహితులను బేధాభిప్రాయాలు లేకుండా లింగ భేదం లేకుండా అందరిని ప్రేమించేవాడు నలుగురిలో ఉండేవాడు నలుగురిని నవ్వించేవాడు వాడే వీడు కర్నాటి మనోహర్ ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు మహేశ్వరం నియోజకవర్గ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షులు కర్నాటి మనోహర్ మరియు, కన్నీళ్లు ఎక్కడో కష్టాలు ఎక్కడో కర్నాటి అక్కడ, కే ఎం ఆర్ అంటేనే కర్నాటి మనోహర్, ఏటీఎం అంటేనే ఎనీ టైం మనోహర్, మనోహర్ అను నాలుగు పదములు, మన్కో హర్ కర్నే వాలా హోతా హై మనోహర్ దట్ ఇస్ కర్నాటి థిస్ ఇస్ మనోహర్ గారు

# ఈ తల్లి పోరాటానికి సలాం చేయాల్సిందే..

**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక.ప్రతినిధి.** కన్నబిడ్డ ఆకలి తీర్చడం కోసం ఒక తల్లి ఎంతటి కష్టాన్నైనా ఓర్చుకుంటుంది. ఆమె ప్రేమ ముందు ఆకాశం అంతటి ఆపదైనా తలవంచాల్సిందే. సామాన్యంగా పురుషులు చేసే రిక్షా కార్మికుడి వృత్తిని, ఒక మహిళ తన చంటిబిడ్డను ఛాతీకి కట్టుకుని నిర్వహిస్తున్న తీరు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో అందరినీ కన్నీటి పర్యంతం చేస్తోంది. పేదరికం వెక్కిరిస్తున్నా, ఎండ నిప్పులు కురిపిస్తున్నా వెరవకుండా సాగుతున్న ఆమె ప్రయాణం ఆత్మవిశ్వాసానికి నిలువెత్తు నిదర్శనం. కన్నీటి ధారల మధ్య కర్తవ్య నిర్వహణ ఒకవైపు పసికందును ఇంట్లో వదిలి రాలేని పరిస్థితి, మరోవైపు రెక్కాడితే కానీ డొక్కాడని దారిద్ర్యం. ఈ రెండింటి మధ్య నలిగిపోకుండా, ఆ తల్లి తన బిడ్డనే తన బలంగా మార్చుకుంది. బిడ్డను తన గుండెలకు హత్తుకుని, రిక్షా తొక్కుతూ కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తోంది. ఆ పసివాడి చిరునవ్వే ఆమెకు కొండంత శక్తినిస్తోంది. ఆకలి కేకల కంటే శ్రమ ద్వారా వచ్చే చెమట చుక్కలే మిన్న అని ఆమె నిరూపిస్తోంది. నిశ్శబ్ద పోరాటం - నిరుపమాన త్యాగం మనం నిత్యం రోడ్లపై ఎంతోమందిని చూస్తుంటాం. కానీ, ఈ తల్లి పడుతున్న కష్టం వెనుక ఒక గొప్ప పాఠం ఉంది. సమాజంలో మహిళలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూనే, కుటుంబ బాధ్యతలను ఎలా భుజాన వేసుకుంటారో ఈ దృశ్యం స్పష్టం చేస్తోంది. ఆమె ఏ గుర్తింపు కోరుకోవడం లేదు, ఏ ప్రశంసల కోసం ఆరాటపడటం లేదు. కేవలం తన బిడ్డ భవిష్యత్తు కోసం నిశ్శబ్దంగా పోరాడుతోంది. మహిళా శక్తికి అసలైన సాక్ష్యం "తల్లి ప్రేమకు సాటి ఏదీ లేదు" అనే మాటను ఈమె నిజం చేసి చూపిస్తోంది. కష్టాల కడలిని ఈదుతూ, తన ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటూ జీవనోపాధి పొందుతున్న ఈ వీరనారి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. ఇలాంటి తల్లుల పట్టుదలకు, అంకితభావానికి సమాజం మొత్తం సెల్యూట్ చేయక తప్పదు. నిజమైన వీరులు సరిహద్దుల్లోనే కాదు, ఇలాంటి సామాన్య మహిళల రూపంలో మన మధ్యే ఉంటారని ఈ చిత్రం సాక్ష్యం




చెబుతోంది.

# అసెంబ్లీల్లో మాటల యుద్ధం

-మొదటిపేజీ తరువాయి

వితంతుల పెన్షన్లు పెంచలేదని ఎదురుదాడికి దిగిన సీతక్క, కేంద్రం చేసిన నల్ల చట్టాలపై రాహుల్ గాంధీ పోరాటంతో వెనక్కి తీసుకున్నారని ఎద్దేవా చేశారు. 16 లక్షల కోట్ల బడా పారిశ్రామికవేత్తలకు రుణమాఫీ చేశారు కానీ, రైతు రుణమాఫీ చేయలేదని సీతక్క విమర్శలు గుప్పించారు. వడ్డీ లేని రుణాల మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, కానీ తాము రూ.58 వేల కోట్ల బ్యాంకింగ్ రుణాలు ఇచ్చామని మంత్రి వివరించారు. కేంద్రం ఏ రకంగా మద్దతు ఇవ్వకున్నా ప్రజాసంక్షేమం కోసం నిధులు అధికంగా వెచ్చిస్తున్నామని వెల్లడించారు. కేంద్రంలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నారు రాష్ట్రం నుంచి నిధులు తెచ్చే బాధ్యత మీకు లేదా అని సూటిగా ప్రశ్నించారు.

"కేంద్ర బడ్జెట్‌లో కనీసం ఏం ఇచ్చారు ఈ విషయం చెప్పండి. తాజాగా ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్?లో రాష్ట్రానికి ఏం ఇచ్చారు. అదే విధంగా ఒక్క జాతీయ హోదా కూడా ఈ పన్నెండు ఏళ్లలో ఒక్క ప్రాజెక్టు కూడా ఇవ్వలేదు. విభజన హామీలకు సంబంధించి కానీ, 2014 నుంచి ఉన్న బకాయిలు ఇప్పటి వరకు ఇవ్వలేదు. దీనిపై వారు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది"

**ఉపన్యాసాలతో ప్రజలకు పనిలేదు**



తాము ఉచిత విద్యుత్, సన్న వడ్లకు బోనస్, నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లు కడుతున్నామని మంత్రి వివరించారు. బీజేపీ నేతల ఊకదంపుడు ఉపన్యాసాలతో ప్రజలకు పనిలేదన్నారు. రైతులకు ప్రతి నెల పెన్షన్? ఇస్తామని బీజేపీ ఇచ్చిన హామీ ఏమైందని ఆమె ప్రశ్నించారు. విదేశాల నుంచి నల్లధనం తెచ్చి అందరి ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామని, లీటర్ పెట్రోల్ రూ.50కే ఇస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి రాగానే ధరలను ఇష్టారాజ్యంగా పెంచారని మండిపడ్డారు. తెలంగాణ నుంచి పన్నులు కావాలి కానీ తెలంగాణ ప్రజల ప్రయోజనాలు పట్టవా అంటూ ప్రశ్నలు సంధించారు. ప్రభుత్వ ఆర్థిక చేయూతతో నాలుగు లక్షల 70 వేల మంది మహిళలు వ్యాపారాలను ప్రారంభించారని వివరించారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులను చేస్తామని సంకల్పంతో పనిచేస్తున్నామని పేర్కొన్నారు. అయినా కూడా ఎగతాళి చేయడం మీకే చెల్లిందని ఎద్దేవా చేశారు.

**బీజేపీ ఎమ్మెల్యేలకు మంత్రి వాకిటి శ్రీహరి కౌంటర్**

అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యేలకు మంత్రి వాకిటి శ్రీహరి గట్టి కౌంటర్ ఇచ్చారు. ప్రపంచ దేశాలు మోకరిల్లి మహాత్మాగాంధీకి దండం పెడుతున్నాయని, అంతటి గొప్ప వ్యక్తి గాంధీజీని చంపిన గాడ్సేను పొగిడితే ఏట్లా? అని ప్రశ్నించారు. గాంధీజీని చంపిన గాడ్సే గొప్పవాడు ఎలా అవుతాడో బీజేపీ నేతలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్ఎస్ఎస్‌ను నిషేధించన సర్దార్ వల్లభాయి పటేల్ గురించి బీజేపీ నేతలు మాట్లాడటం విడ్డూరంగా ఉందంటూ విమర్శించారు.

## ఈనెల 30న తై బజార్ వేలం పాట..

– ఆసక్తి కలవారు డిపాజిట్ చేయాలి




**– మహాన్ న్యూస్,దుబ్బాక, మార్చి24:** దుబ్బాక పట్టణానికి చెందిన తై బజార్ వేలంపాట ఈ నెల 30 సోమవారం రోజున నిర్వహిస్తున్నట్లు దుబ్బాక మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వేలంపాటలో పాల్గొనేవారు 25వేల డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని ఆయన అన్నారు. అంతేకాకుండా వేలంపాటలో వచ్చినవారు.ఆరు నెలల డబ్బులు ఇవ్వాలని, అంతేకాకుండా బ్యాంకు చెక్కును ఇవ్వాలన్నారు. ఈనెల 30 సోమవారం రోజున ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో వేలం పాట నిర్వహించడం జరుగుతుందన్నారు.ఆసక్తిగల వారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## గ్రంధి సుబ్బారావు వర్ధంతి సందర్భంగా నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ మీ కర్నాటి

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నేడు స్వర్గీయ క్రేన్ వక్కపొడి అధినేత గ్రంధి సుబ్బారావు గారి వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ ఒక ప్రముఖ వ్యాపారవేత్త దాత ఆధ్యాత్మిక వ్యక్తి క్రేన్ వక్కపొడి అధిపతిగా సుప్రసిద్ధుడు అనేక చోట్ల దేవాలయాలు అన్నదాన సత్రాలు కట్టించినారు ఇతను గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండలంలోని కొర్నె గ్రామంలో 1930 సంవత్సరంలో జన్మించినాడు ఇతను 1952లో స్థాపించిన క్రేన్ వక్కపొడి కంపెనీ 50 ఏళ్లలో వందల కోట్ల కంపెనీగా ఎదిగింది ఇతను 2017 మార్చి 24 శుక్రవారం రోజున గుంటూరులోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో మరణించినారు అతను ఆరవ తరగతి వరకు చదివినారు మొదటగా వాణి ఒక్కపొడి పలుకులు అనే పేరుతో 100 రూపాయలతో వ్యాపారాన్ని స్థాపించినాడు ఆ తరువాత వ్యాపారంలో పోటీ పెరిగింది దాంతో పేరును నంబర్ వన్ వాణి ఒక్కపొడి అని పేరు మార్చాడు ఈ వ్యాపారం మొదటగా మంగళగిరి లో ప్రాచుర్యం పొందింది సుబ్బారావుకు ఒక కుమారుడు నలుగురు కుమార్తెలు ఉన్నారు ఇతను నీడ అనే చిత్రానికి నిర్మాణ సహకారం అందించారు హరికృష్ణ కథానాయకునిగా వచ్చిన టైగర్ హరిశ్చంద్రప్రసాద్ అనే సినిమాలో ముఖ్యమంత్రిగా నటించినారు ఇతను పలు దేవాలయాలు అనాథ ఆశ్రయాలు సత్రాలు కట్టించినారు వేదాలు ఉపనిషత్తులు స్వీకరించి గ్రంథాలయాలని ఏర్పాటు చేసినారు గుంటూరులో సంపత్ నగర్ లోని అయ్యప్ప దేవాలయాన్ని నిర్మించినారు ఈ ఆలయ కేంద్రంగా ప్రత్యేక అయ్యప్ప దీక్ష తీసుకున్న 2500 మందికి ఉచితంగా 40 రోజులపాటు బాబీ క్ష ఏర్పాటు చేసినారు మరి ఇన్ని ధార్మిక సంస్థలను ఆధ్యాత్మిక సంస్థలను నిర్మించిన వీరు ప్రతిరోజు వందల కిలోమీటర్లు వారి యొక్క సైకిల్ పై ప్రయాణిస్తూ ప్రతి మనిషిని ప్రతి వ్యక్తిని కలుస్తూ అందరికీ కూడా ఆ యొక్క క్రేన్ వక్కపొడులను అలవాటు చేసి మొదట వారికి అందరికీ ఉచితంగా ఇచ్చిన రోజులు ఉన్నవి మరి వీరు ముఖ్యంగా ప్రతి గ్రామంలో చిన్నచిన్న కిరాణా కొట్టులలో మరియు చిన్న చిన్న గ్రామాల కూడళ్ల వద్ద హోటల్ వద్ద ప్రతి వ్యక్తికి మొదలు ఉచితంగా ఇచ్చినారని వారి యొక్క చరిత్రలో రాసి ఉన్నది మరి ఇంత కష్టపడి వీరు వందల కోట్లకు లక్షల కోట్లకు అధిపతిగా ఎదిగినందుకు వీరిని అభినందించాలి మరి నేటి సమాజం నేటి యువత కూడా వీరి యొక్క అడుగుజాడల్లో నడుస్తూ వ్యాపారాన్ని అభివృద్ధి పరుస్తూ 100 రూపాయల నుండి 100 కోట్ల వరకు ఎదగాలని కోరుకుంటూ మీ కర్నాటి వీరికి నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు మహేశ్వరం నియోజకవర్గ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు కర్నాటి మనోహర్ మరియు, కే ఎం ఆర్ అంటేనే కర్నాటి మనోహర్, ఏటీఎం అంటేనే ఎనీ టైం మనోహర్, కన్నీళ్లు ఎక్కడో కష్టాలు ఎక్కడో కర్నాటి అక్కడ మరియు, మనోహర్ అనే నాలుగు పదములు, మన్కో హర్ కర్నే వాలా హోతా హై మనోహర్ దట్ ఇస్ కర్నాటి థిస్ ఇస్ మనోహర్,గా

గ్రంధి సుబ్బారావు



| | |
|---|---|
| మరణం | 2017 మార్చి 24 గుంటూరు |

## గడ్డం చంద్రకళ కి శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళు లర్పిస్తూ న్న కర్నాటి



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వర.** స్వర్గీయ గడ్డం చంద్రకళ గారు వీరు చేవెళ్ల పార్లమెంటు మాజీ సభ్యులు మరియు మా అందరికీ సుపరిచితులు అన్నగారు రంజిత్ రెడ్డి గారి మాతృమూర్తి శ్రీమతి గడ్డం చంద్రకళ గారు మరణించారని తెలిసి దిగ్భ్రాంతి వ్యక్తపరుస్తా ఉన్నాను నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ వీరి యొక్క అంతిమయాత్రలో పాల్గొనడం జరిగింది అన్నగారు రంజిత్ రెడ్డి గారు నాకు గత పది సంవత్సరముల నుండి సుపరిచితులు మీరు మీ వద్దకు పలుమార్లు వచ్చి కలిశానని చెప్పడానికి సంతోషిస్తున్నాను మరియు అమ్మగారు చంద్రకళమ్మగారు మన అందరికీ కూడా అమ్మగా భావిస్తూ మన అందరం కూడా అమ్మగారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ అమ్మగారి యొక్క ఆత్మ శాంతించాలని ఆ భగవంతుని వేడుకుంటూ అమ్మగారు మీరు ఏ లోకంలో ఉన్న మా రంజిత్ రెడ్డి అన్నగారికి మీ యొక్క ఆశీస్సులు మీయొక్క దీవెనలు ఉండాలని కోరుకుంటూ రంజిత్ రెడ్డి అన్నగారి అభిమాని కర్నాటి మనోహర్ ప్రజా సేవకుడు, బీసీ ఉద్యమ నాయకుడు మహేశ్వరం నియోజకవర్గం ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు కర్నాటి మనోహర్ ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు , కన్నీళ్లు ఎక్కడో కష్టాలు ఎక్కడో కర్నాటి అక్కడ, కే ఎం ఆర్ అంటేనే కర్నాటి మనోహర్ ఏటీఎం అంటేనే ఎనీ టైం మనోహర్, మనోహర్ అను నాలుగు పదములు, మన్కో హర్ కర్నే వాలా హోతా హై మనోహర్ దట్ ఇస్ కర్నాటి థిస్ ఇస్ మనోహర్

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551